తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 08
శుక్రవారం
28 ఫిబ్రవరి 2025
Follow :

## జోడేడ్ల జోరు.. బోనాల హోరు

### చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం

# వనమంతా జనం..



ఏడుపాయల జాతరలో ప్రధానమైన ఘట్టమైన బండ్ల ఊరేగింపు గురువారం సాయంత్రం ధూంధాంగా సాగింది. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా గుమ్మటాల బండ్లకు కాడెడ్లను కట్టి, చెర్నకోలలు చేతపట్టి జై వన దుర్గామాత అంటూ రైతులు బండ్లను ఊరేగించారు. ఊరేగింపుకు ముందు హక్కుదారైన పెద్ద లచ్చన్నగారి గంగారెడ్డి, సాయిరెడ్డి ఇంటి నుంచి ఆలయ ఈవో చంద్రశేఖర్ 18 మంది పనిబాటల వాళ్లతో కలిసి ఊరేగింపుగా వెళ్లి బొట్టును తీసుకొచ్చారు. జాతరలో అన్నింటికన్న ముందు వరుసలో తిరిగే పాపన్నపేట సంస్థానదీశుల బండి వద్ద స్వాగతం పలికి గుమ్మడికాయ కొట్టి ఈవో చంద్రశేఖర్, మెదక్ డిఎస్పీ ప్రసన్నకుమార్, ఆలయ సిబ్బంది బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. శివసత్తుల శిగాలు, పోతరాజుల విన్యాసాలు కనువిందు చేశాయి. మెదక్ జిల్లా బ్యూరో/పాపన్నపేట,ఫిబ్రవరి 27 (జనంసాక్షి):

## సమాజాన్ని జాగృతపరిచేవి కళలు : ఈవో చంద్ర శేఖర్

ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారి జాతర నిర్వహణలో భాగంగా జిల్లా కలెక్టర్ పాలన యంత్రాంగం ఆధ్వర్యంలో ఏడుపాయల జాతర ప్రాంగణంలో అధికారికంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల కార్యక్రమానికి సంబంధిత వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశ భక్తికి సంబంధించిన వివిధ కళాకారులు భరతనాట్యం , పాటలు రూపంలో దేశభక్తిని ఆధ్యాత్మ భక్తి భావాన్ని కల్గించారు. వారిలో ఉన్న ప్రతిభాపాటవాలు సమాజానికి అవగతమవుతాయన్నారు. దేశభక్తి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం మహాశివరాత్రి, వనదుర్గ అమ్మవారి ఆధ్యాత్మిక భావన ఉట్టిపడే పాటలు కళ్లకు కట్టినట్టుగా పాటలు నృత్యాల రూపంలో ద్వారా వినిపించారని కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కాకర్లపూడి రామచంద్ర రాజు, అధికారులు సాంస్కృతిక సారధి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

9

# శివపార్వతుల కళ్యాణం రథోత్సవంలో పాల్గొన్న ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి

**శివాజీ విగ్రహా ఏర్పాటుకు 50 వేల విరాళం**



**ఉర్కొండ ఫిబ్రవరి 27 (జనంసాక్షి):**మండలంలోని రెవల్లి గ్రామంలో మహా శివరాత్రి పండగ సందర్భంగా శివ పార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ఉదయం రథోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని గ్రామంలో ప్రజలంతా కలిసి భక్తితో శివపార్వతుల కళ్యాణం, రథోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వర్తించడం చాలా సంతోషం కలిగించింది అని ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నందుకు సంతోషంగా ఉంది అని అన్నారు. శివాజీ విగ్రహ ఏర్పాటుకు ఎం జె ఆర్ 50వేల విరాళం. రథోత్సవంలో పాల్గొన్న ముచ్చర్ల జనార్దన్ రెడ్డికి గ్రామానికి చెందిన యువకులు ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలి అని కోరడంతో వెంటనే స్పందించి 50 వేల రూపాయల విరాళం అందించడం జరిగింది. సందర్భంగా మాట్లాడుతూ హిందూధర్మం కోసం యువకులు అంతా కూడా మంచి అలవాట్లు అలవరచుకోవాలి అదేవిధంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ గారినిస్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకోవాలి అని అన్నారు. శివాజీ విగ్రహ ఏర్పాటుకు 50.వేల రూపాయలతో పాటు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలొ ఆలయకమిటీ సభ్యులు, తాజామాజీ ప్రజా ప్రతినిధులు జిల్లాకౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి, ఓర్సు ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి పరశురాములు, మల్లేష్ యాదవ్, అర్జున్ రెడ్డి ,భద్రయ్య , శివుడు,



బూత్ అధ్యక్షుడు అశోక్ ,రమేష్ ,శివనాద ్శివపార్వతుల కళ్యాణం రథోత్సవంలో పాల్గొన్న ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి గ్రామ పెద్దలు సాంబ శివుడు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ప్రజలందరూ సుఖసంతోషాలుగా ఉండాలి

**సోమేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్**



**చిన్నశంకరంపేట ఫిబ్రవరి27(జనంసాక్షి):**చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని సోమేశ్వర ఆలయ 54వ వార్షికోత్సవ సందర్భంగా, గురువారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆలయాన్ని సందర్శించారు. అక్కడి కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ, చిన్న శంకరంపేట ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నాను అని తెలిపారు. వీరి వెంట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల గోపాల్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు సాన సత్యనారాయణ, తాజా మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, సీనియర్ నాయకులు శ్రీమాన్ రెడ్డి, పోతరాజు జనార్ధన్, శంభుని రాజుతదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



**సదాశివపేట ఫిబ్రవరి 27(జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలు గురువారం మండల పరిధిలో ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటలకు పోలింగ్ కాగా సాయంత్రం 4 గంటలకు గంటలకు ముగిసింది. రెండు కేంద్రాలలో కలిపి 1594 పట్టభద్రుల ఓటర్లు ఉండగా 1143 మంది ఓటరు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 106 మంది ఉండగా 98 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో 77% పోలింగ్ కాగా, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 92.45 శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నూతన బైబిల్ మిషన్ ప్రార్ధన మందిర

## ప్రతిష్టారాదన మహెూత్సవ ఆహ్వానం

**గద్వాల్‌రూరల్ ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల పట్టణము నందు ఈ నెల 28వ తేదీన జరిగే నూతన బైబిల్ మిషన్ ప్రార్థన మందిర ప్రతిష్టారాదన మహెూత్సవ కార్యక్రమంకు రెండు తెలుగు రాష్ట్రాల దైవ సేవకులు ఉమ్మడి జిల్లాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈప్రార్థనమందిర ప్రతిష్టారాదన మహెూత్సవమును విజయవంతం చేయవలసిందిగా పత్రిక ముఖంగా తెలియపరుస్తున్నాము. ఈకార్యక్రమంకుఆహ్వానించువారు రెవ.బి.అద్భుత కుమార్ ప్రెసిడెంట్ బైబిల్‌మిషన్ గుత్తి ప్రార్థనశాల,బి మణి కుమారి సంఘ సభ్యులు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా రెవ.ఎన్‌శ్యాముల్ భూషణం,వైస్ ప్రెసిడెంట్ గన్నవరం రెవ.జిచంద్ర నాయక్,సెక్రెటరీ గన్నవరం రెవ.ఎస్ సంజీవం,జాయింట్ సెక్రెటరీ గన్నవరం డాక్టర్ టీయేసు రాజు,ఫౌండర్ ప్రిన్స్ ఆఫ్ పిఎస్ మినిస్ట్రీస్ హైదరాబాద్ తదితరులు ముఖ్య ఆహ్వానితులుగా పాల్గొంటున్నారు.



# బసవేశ్వరునికి ప్రత్యేక పూజలు



**నాగల్గిద్ద ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** నారాయణఖేడ్ పట్టణంలోని మర్వాడీ గల్లిలోనిపురాతన శ్రీమహాత్మ బసవేశ్వర మందిరంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ జెడ్పిటిసి సంగీత జితేంద్రనాథ్ షెట్కార్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఆలయ పూజారి మడపతి సంతోష్ వారిని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకంత్ పాటిల్,మనూర్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగమేష్ పాటిల్, మాజీ వార్డు మెంబర్ దిగ్వాల్ మనోహర్, కల్యాణి అశోక్,ఆలయ నిర్వాహకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా అమావాస్య వేడుకలు



**మక్తల్, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** మహాశివరాత్రి అమావాస్య పర్వదినం సందర్భంగా మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్ లో వెలిసిన శ్రీ ఉమామహేశ్వరాలయం లో, కేశవ్ నగర్ లో ఉన్న కర్రెమ్మ దేవాలయం లో అమావాస్య వేడుకలు వైభవంగా జరిగాయి. గురువారం అమావాస్య సందర్భంగా ఆలయ అర్చకులు సిద్దరామయ్య స్వామి ఆధ్వర్యంలో తెల్లవారుజామున 4 గంటల నుండి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు .ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామి వారికి అభిషేకాలు చేయించి మొక్కలు చెల్లించుకున్నారు. అభిషేకం విశేష పూజలు అనంతరం స్వామివారికి విశేష అలంకరణ గావించారు. అలంకరణ అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలను నిర్వహించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిన్న కృష్ణయ్య, బి.ఆంజనేయులు సూర్య, పోలేపల్లి అనంత కుమార్, బి. శ్రీనివాసులు, జానమొల్ల పాపిరెడ్డి, నవీన్, కర్రెమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షులు కర్రెం కృష్ణ, ప్రధాన కార్యదర్శి కర్రెం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**రేవల్లిఫిబ్రవరి27(జనంసాక్షి):**రేవల్లిమండలంలోని తల్పునూర్ జడ్పీహెచ్ స్కూల్‌లో 32మంది విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. కలెక్టర్ గా వి.శ్రీవాణిక, డిఈఓగా వి. శ్రావణి, ఎంఈఓ వి.మహేష్ హెచ్‌ఎంగా కె.కావేరి మిగతా 28 మంది విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మండల విద్యాధికారి బాల్ రెడ్డి రేవల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి.ప్రసాద్ తల్పునుర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలు, ఉపాధ్యాయులు, చంద్ర కాంత్, రాము, ఫయాజ్, సతీష్, గోపాల్, మధుకర్, నరసింహ, కృష్ణయ్య, మల్లయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమావాస్య అన్నదానం గొప్పదానం

**తూప్రాన్ ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** పెద్దల పేరున ఐవిఎఫ్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం నిర్వహించడం గర్వకారణమని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకురాలు ఆంక్ష రెడ్డి తెలిపారు. తూప్రాన్ లో సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద కోడి ప్యాక చిన్న రాములు రుక్మమ్మ పేరుతో వారి కుమారులు కురిపియాక సుజాత వెంకటేశం రీతు గుప్త బద్రీనాథ్ ఆధ్వర్యంలో అన్నదానాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. తూప్రాన్ పట్టణానికి వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వస్తుంటారని అమావాస్య రోజు అన్నదానం నిర్వహించడం ఎంతో మేలు కలుగుతుందని అన్నారు .అన్ని దానాల కన్నా అన్నదానం ముఖ్యమని ఆర్యవైశ్యులు అమావాస్య అన్నదానం నిర్వహించడం మంచి విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐ వి ఎఫ్ కోశాధికారి కోడి ప్యాక నారాయణ గుప్తా ఐ వి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉప్పల నరసింహులు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ అమావాస్య అన్నదానం అధ్యక్షులు నాగరాజు లక్ష్మణరావు నారాయణ గుప్తా భాస్కర్ రెడ్డి మహేందర్ రెడ్డి విశ్వరాజు ఆర్యవైశ్యులు ఐవిఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో రమాదేవి



**చిన్నశంకరంపేట: ఫిబ్రవరి 27 (జనంసాక్షి):**చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని 432, 226 పోలింగ్ కేంద్రాలను గురువారం మెదక్ ఆర్డీవో రమాదేవి పరిశీలించారు. పోలింగ్ సరళి వివరాలు తాసిల్దార్ అబ్దుల్ మన్నన్‌ను అడిగి తెలుసుకున్నారు. 12 గంటల వరకు టీచర్స్ నమోదు 21.6, పట్టబద్ధులు 41.46 ఓటర్ నమోదు జరిగిందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని పోలీసులకు సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అబ్దుల్ మన్నన్, బూతు లెవెల్ అధికారులు ఉన్నారు.

# ఎమ్మెల్సీకి 76శాతం పోలింగ్



**మునిపల్లి,ఫిబ్రవరి 27(జనంసాక్షి):** గురువారం జరిగిన ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలో మునిపల్లి మండలంలో 76 శాతం పోలింగ్ జరిగింది. 504 మంది ఓట్లకు గాను 383 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పురుషులు 314,స్త్రీలు 69 మంది ఓట్లు వేశారు .ఉపాధ్యాయులు 14మందికి గాను 13మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పట్టభద్రుల ఓటింగ్ నిరంతరాయంగా కొనసాగింది.

## ప్రమాదవశాస్తు చెరువులో పడి మహిళ మృతి



**చిన్నశంకరంపేట ఫిబ్రవరి27(జనంసాక్షి):** బట్టలు ఉతకడానికి చెరువులోకి వెళ్లిన ఓ వివాహిత మహిళ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. ఎస్.ఐ నారాయణ కథనం ప్రకారం వివరాలు మండల పరిధి సూరారం గ్రామానికిచెందిన తొంట సావిత్రి (39) గ్రామంలోని పెద్ద చెరువులో బట్టలు ఉత్తకడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులోపడి మృతి చెందినట్లు మృతురాలి భర్త దుర్గయ్య పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్ట్ మార్ట్ నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ. నారాయణ తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

**అదనపు డిఎస్పి సంజీవరావు**

**నిజాంపేట్ ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బాగంగా నిజాంపేట్ మండల కేంద్రంలోని పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు అదనపు డిఎస్పి సంజీవరావు తెలిపారు. బుధవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రాలను పరిశీలించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కి 395 బూత్ ఏర్పాటు చేయగా 314 ఓట్లు ఉన్నాయని అందులో 66% ఓట్లు పోలయ్యాయన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ బూత్ నెంబర్ 200 అందు లో 23 ఓట్లు ఉన్నాయి మొత్తం పోలయైన ఓట్ల శాతం 68.15%గా ఉండగా ఇట్టి పోలింగ్ సరళిని స్థానిక తహసీల్దార్ నాగాజ్యోతి, మండల వ్యవసాయధికారి, సబ్ఇన్స్పెక్టర్ మోగులయ్య ,గిర్ధవర్ జాన్సన్ సిబ్బం ది పరిశీలించారు.



# ప్రతి చిన్నారికి సంపూర్ణ టీకాకరణే మన లక్ష్యం

**జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవి కుమార్ నాయక్**



**నాగర్ కర్నూల్, ఆర్సీ, ఫిబ్రవరి 27(జనంసాక్షి):**నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రతి చిన్నారికి సంపూర్ణ వ్యాధి నిరోధక టీకా కరణ చేయడం తప్పనిసరని, నవజాత శిశువులకు పుట్టిన 24 గంటలలోపే బీసీజీ, పోలియో హెపటైటిస్ బి వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి వేయాలని అన్నారు. గురువారం నాడు నాగర్‌కర్నూల్ జిల్లా ఇమునైజేషన్ అధికారి డా.రవికుమార్ నాయక్ మన్ననూరు మండలంలోని వట్వర్లపల్లి గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, దోమలపెంట, ఈగలపెంట ఆరోగ్య ఉపకేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దోమల పెంట మరియు ఈగల పెంట అరోగ్య ఉప కేంద్రలలో టీకా కరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ప్రతి చిన్నారికి సంపూర్ణ టీకాకరణే మన లక్ష్యంగా పనిచేయాలని, చిన్నారుల డ్యూ లిస్ట్ ప్రకారం టీకా కరణ చేసిన గర్భవతుల మరియు చిన్నారుల వివరాలను యు విన్ పోర్టల్ లో తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో హాజరు పట్టికను, మందుల నిల్వలను, వ్యాక్సిన్ నిల్వలను, ఒపి సేవల రికార్డులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, పర్యవేక్షణా సిబ్బంది యాదగిరి,ఎమ్.ఎల్.ఎచ్.పి.లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలి

**ఎంపిడిఓ రహమ్మతుద్దీన్**

**మాగనూరు ఫిబ్రవరి 27(జనంసాక్షి):** నర్సరీల్లో లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలనీ ఎంపీడీఓ రహమతుద్దిన్ అన్నారు, గురువారం మండలంలోని అమ్మపల్లి గ్రామంలో ఎంపీడీవో రహమతుద్దీన్ నర్సరీనీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు ఎక్కువ ఉన్నాయనీ మొక్కలకు షెడ్ నెట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్ పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వి రజనీ

**వనపర్తి క్రైమ్ ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** నేటి కాలంలో సైబర్ నేరాలు అధికమవుతున్నాయని తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు అర్జించాలనే మన అత్యాశను సైబర్ నేరగాళ్లు లాభాలుగా మార్చుకుంటున్నారు, అత్యాశకు వెళ్లి అపరిచిత వెబ్సైట్లో లాగిన్ అయ్యి బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులను పోగొట్టుకుంటున్నారు అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు. గురువారం వనపర్తిలోని బాలుర మహాత్మ జ్యోతిబాపూలే వెల్ఫేర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు జిల్లా న్యాయ సేవ సంస్థ పనితీరు గురించి,ఏ విధముగా సంస్థ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలలో ,




విద్యార్థులలో చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు.కార్యక్రమము ముఖ్య ఉద్దేశమైన చట్టాలను వివరించడంలో భాగంగా బాల్యవివాహాల చట్టం పోక్సో యాక్ట్ మోటార్ వెహికల్ యాక్ట్ బాల కార్మికుల చట్టం గురించి తెలియజేశారు అదేవిధంగా పిల్లలు మొబైల్‌లో వీడియో గేమ్స్ ఆడుతూ గుర్తు తెలియని లింక్స్‌ను క్లిక్ చేయరాదు అని, అలా చేయడం వల్ల తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులను సైబర్ నేరగాళ్లు దోచుకుంటారని తెలియజేశారు ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్‌ఫ్రీ నెంబర్‌ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు.పరీక్షల సమయం కావడంతో ప్రతివిద్యార్థి కూడా క్రమశిక్షణతో చదువుకొని మంచి ఫలితాలను పొందాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ లార్డ్స్ ఉత్తరయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేఘ ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళ దారుణ హత్య

**సదాశివపేట ఫిబ్రవరి 27 (జనంసాక్షి):**పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ప్రహరీ గోడ వెనుకాల గురువారం తెల్లవారుజామున మహిళ దారుణ హత్యకు గురి అయినట్లు సీఐ మహేష్ గౌడ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే మండలంలోని నంది కంది గ్రామానికి చెందిన సారా చిన్న లక్ష్మి(35) తన కూతురు శిరీష దగ్గరకి గత నాలుగైదు రోజుల క్రితం అనంతసాగర్ వెళ్లి 26 న తన కూతురు శిరీష తో కలిసి అనంతసాగర్ నుంచి సదాశివపేటకు వచ్చి కూరగాయలు తీసుకొని కూతుర్ని అనంతసాగర్ ఆటో ఎక్కించి అనంతరం నంది కంది గ్రామానికి వెళ్లి రాత్రి పదిన్నర గంటల సమయంలో ఏదో పని ఉందని తన భర్తకు చెప్పి తిరిగి సదాశిపేటకు వచ్చి హత్యకు గురైందని సీఐ తెలిపారు. మృతదేహం నగ్నంగా పడి ఉంది. మృతురాలి తమ్ముడు వెంకటాపురం గ్రామానికి చెందిన మల్లేశం సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా మృతురాలి అక్క సారా చిన్న లక్ష్మి గా గుర్తించి నట్లు పోలీసులకు తెలిపారు.మృతురాలి తమ్ముడు మల్లేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ మహేష్ గౌడ్ తెలిపారు.





## కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ పాలసీలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి



**మహమ్మదాబాద్ ఫిబ్రవరి27(జనంసాక్షి):** పేద ప్రజలకు అండగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ పాలసీ గురించి ప్రజలకు అవగాహన ఒక్క సంవత్సరానికి 436.జీవన్ జ్యోతి 20 ప్రమాద బీమా లాంటి ఇన్సూరెన్స్ పాలసీ గురించి గురువారం విడ్స్ వారి ఆధ్వర్యంలో దేశాయిపల్లి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో వివిధ గ్రామ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి పాలసీ గురించి తెలియజేశారు.తమ పిల్లలు చిన్న వయసులో ఉన్నప్పుడే ఎలాంటి ఆర్థికంగా ఇబ్బందులు రాకుండా తల్లి దండ్రులు తగిన ఆర్థిక రక్షణ కోసం ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది జాతీయ పింఛన్ పథకం పిల్లల భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ పాలసీని ప్రమాద బీమా సుకన్య సమృద్ధి పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలిని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆనంద్ శిరీష వివిధ గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# బీసీ సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేద్దాం

## జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్



**బిజినేపల్లి ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని వెలమ ఫంక్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించనున్న జిల్లా బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో బీసీ కుల సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్ కోరారు. మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో గురువారం బీసీ పోలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అరవిందాచారితో కలిసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకొని రాజకీయంగా, సామాజికంగా బీసీలు చైతన్యం కావాలని అన్నారు. అవకాశాలు ఉన్న అవగాహన లేకపోవడంతో ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లోని బీసీ కులాల ప్రజలు దుర్భరమైన జీవనం సాగిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగ అవకాశాల్లో, రాజకీయంగా చట్టసభల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పిస్తే బీసీ కులాలకు న్యాయమైన వాటా దక్కుతుం దన్నారు. తక్కువ జనాభా ఉన్న అగ్రవర్ణాల పేదలకు పది శాతం రిజర్వేషన్ అమలు చేయడంతో అదిక శాతం ఉన్న బీసీ కులాలకు రిజర్వేషన్ ప్రక్రియలో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ల అమలులో, చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించడంతో జనాభా ఆధారంగా చేప టకపోతే బీసీ కులాలంతా ఐకమత్యంతో ఉద్యమిస్తామని హెచ్చరించారు. నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే బీసీ కులాల రౌండ్ టేబ ల్ సమావేశానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిదిగా హాజరవ్వనున్నట్లు తెలిపారు. ఈసమావేశానికి అధిక సంఖ్య బీసీలు హాజరై విజయవంతం చేయాలని కోరారు ఆయన వెంట బీసీ నాయకులు జి.శివ, వేముల సత్యం. మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య, కంపిండ్ల పెంటయ్య, అనేమోని శ్రీశైలం, యాదయ్య, సిద్ధుల శివ తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచిన కౌటిళ్యా సైన్స్ రచనలు



**బిజినేపల్లి, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** తన రచనల ద్వారా విద్యార్థుల్లో సైన్స్ అంశాల బోధనపై పఠనా సక్తిని పెంపొందించిన రచయిత డాక్టర్ ప్రతాప్ కౌటిళ్యాను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్లు ప్రొఫెసర్ డాక్టర్ రాజేందర్ సింగ్, ప్రొఫెసర్ డాక్టర్ యాదగిరిలు కొనియాడారు. హైదారాబాద్ లోని ఉన్నత విద్యాశాఖ కమిషనరేట్‌లో గురువారం సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ ప్రతాప్ కౌటిళ్యాను శాలువాతో సన్మానించి అభినందించి మాట్లాడారు. బయో కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉంటూనే పరిశోధనల పట్ల అభిరుచితో సైన్స్ డాట్ కమ్, సైన్స్ నేచర్, సైన్స్ వంటి పుస్తకాలను రచించి విద్యార్థుల్లో సైన్స్ బోధన పట్ల, సైన్స్ పరిశోధనల పట్ల అభిరుచిని కల్గించాడని అన్నారు. ప్రతాప్ కౌటిళ్యా రాసిన పుస్తకాలు సైన్సును సృ జనాత్మకంగా బోధిస్తే వినూత్నమైన ఆవిష్కరణల దిశగా ఆలోచనలు విద్యార్థుల్లో రేకెతిస్తున్నాయన్నారు. సైన్సో మరిన్ని పుస్తకాలు రచించి రాబోయ్యే భవిష్యతు తరాల వారికి నూతన ఆవిష్కరణ చేసేలా ఉపయోగపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆకట్టుకున్న కుస్తీ పోటీలు





**నిజాంపేట్ ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీవెంకటాపుర ఉమా సంగమేశ్వర స్వామివారి స్వర్ణోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహించిన కుస్తీ పోటీలు ఆకట్టుకున్నాయి. గతంలో ఇక్కడ కుస్తీ పోటీలు నిర్వహించేవారు కొన్ని సంవత్సరాలుగా అనివార్య కారణాల వలన కుస్తీ పోటీలు నిలిచిపోయాయి. తిరిగి ఈసంవత్సరం శివ రాత్రి పర్వదినం పురస్కరించుకొని మళ్లీ ఆలయ కమిటీ సభ్యులు కుస్తీ పోటీలను ఏర్పాటు చేశారు.ఈ పోటీలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జంగం బాబు,గ్రామ పెద్దలు, యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి



**నంగునూర్ ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కేంద్రంలోని పోలింగ్ స్టేషన్ నం. 471 లో యువ నాయకులు వంగ రాజేశ్వర్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైనవి కాగా, సమర్థమైన నాయకత్వాన్ని ఎన్నుకునేందుకు ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. పట్టభద్రులు అధిక సంఖ్యలో హాజరై ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలి ఆయన సూచించారు.మాజీ ఉపసర్పంచ్ ప్రకాష్ రెడ్డి, టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గోవిందరం రవి,ప్రధాన కార్యదర్శి సంపత్ యాదవ్ ,సాయి రెడ్డి,సంతోష్, వేణు,నరేష్, భారత్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి

**హుస్నాబాద్,ఫిబ్రవరి27(జనంసాక్షి):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా హుస్నాబాద్ టౌన్‌లోని జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల లో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు.



## అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నపూజలు



**చేర్యాల ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** చేర్యాల పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలోని శివలింగానికి గురువారం అన్నపూజ నిర్వహించారు. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త దంపతులు శివలింగానికి పంచామృతభిషేకాలతో పాటు రుద్రాభిషేకం, బిల్వార్చన వివిధపత్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేపట్టారు.ఈ సందర్భంగా మహాశివరాత్రి పర్వదినం గురించి భక్తులకు వివరించారు. చివరగా అన్నప్రసాద కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో అన్నపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



**నంగునూరు ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం నంగునూరులో రెండు పోలింగ్ కేంద్రాలను, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.మొత్తం 1,361 పట్టభద్రులు, 52 మంది ఉపాధ్యాయ ఓటర్ల కోసం నంగునూరు ఉన్నత పాఠశాలలో మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నంగునూరు మండల పరిధిలోని పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ ఓటు హక్కు ఈకేంద్రాలలోవినియోగించుకున్నారు. మొత్తం 1,361 మంది పట్టభద్రులకు 962 ఓటు వేశారు. దీంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మండలంలో 70 శాతం పోలింగ్ నమోదైంది. ఉపాధ్యాయ ఓటర్లు 52 మందికి 51 మంది తమ ఓటుహక్కునువినియోగించుకోవడంతో 98 శాతం పోలింగ్ నమోదైందని అధికారులు తెలిపారు

## చిన్నమల్లన్న ఆలయంలో ఘనంగా పెద్దపట్నం

**చేర్యాల, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** చేర్యాల పట్టణంలోని చిన్ని మల్లన్న ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం అర్ధరాత్రి ప్రారంభమైన పెద్ద పట్న కార్యక్రమం గురువారం ఉదయ వరకు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఒగ్గు పూజారుల డమరుక నాదాల మధ్య మంత్రోచ్ఛారణతో భక్తిశ్రద్ధలతో వేసిన పెద్ద పట్నానికి వచ్చిన భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయి మల్లన్న నామస్మరణ చేస్తూ పులకితులయ్యారు. ఈ సందర్భంగా చిన్ని మల్లన్న దేవాలయ అధ్యక్షుడు ఆడెపు చంద్రయ్య ఆధ్వర్యంలో దేవాలయ ఆరవ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి కల్యాణము, అభిషేకంతో పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు ఇప్ప కాయల మల్లేశం, ధర్మకర్తలు దూడం వెంకటేశం, నాగుల వెంకటేశం, తవుట రవీందర్, గోనె కిషన్ రావు, మలిపెద్ది రామచంద్రం,ఇప్పకాయలరామచంద్రం,కుడిక్యాల నరేష్, వేముల పుండరీకం, మండల భాగ్యనరహరి, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు ఆడెపు మహేష్, మాజీ కౌన్సిలర్ ఆడెపు నరేందర్, సిరిముల్లా పరమాత్మ, ఇప్పకాయల యాదగిరి, మలిపెద్ది వెంకటేశం, ఆడేపు యాదగిరి, కొంపెల్లి కనకయ్య, దాసరి బాలరాజు, బీర్కూరి శ్రీనివాస్, మంచాల కొండయ్య, అంబాలబుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.



# అల్లాదుర్గంలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

**అల్లాదుర్గం పిబ్రవరి27( జనంసాక్షి):**నిజాంబాద్, మెదక్ కరీంనగర్, అదిలాబాద్, పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం అల్లాదుర్గం మండలంలో ప్రశాంతంగా జరిగింది. పట్టభద్రుల స్థానానికి అల్లాదుర్గం మండలంలో 447 మంది ఓటర్లు ఉండగా 328 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు,73.37% ఓటింగ్ జరిగింది . అలాగే టీచర్స్ ఎమ్మెల్సీ లో మండలంలో 11 మంది ఓటర్లు ఉండగా 11 మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు . 100% పోలింగ్ జరిగింది. తాసిల్దార్ మల్లయ్య పోలింగ్ కేంద్రాలలో పర్యవేక్షించారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏఎస్ఐ తుకారం ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



# ఏడుపాయలకు సంస్థాన్ బండి



గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు

**పాపన్నపేట,ఫిబ్రవరి,27(జనంసాక్షి):** చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది.మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ క్షేత్రంలో మూడు రోజులు మహాశివరాత్రి జాతర ఉత్సవాలు వైభవంగా జరుగుతాయి.ఈసందర్బంగా రెండవ రోజు గురువారం ఉదయం పాపన్నపేట సంస్థాన్ బండి ఏడుపాయలకు తరలి వెళ్ళింది.గ్రామ ప్రజలు భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు చేశారు.పోలీస్ శాఖ సిబ్బందితో బందోబస్తూ కల్పించింది.అనవాయితీ ప్రకారం ఏడుపాయల మహావన జాతరలో ఈబండి ముందు వరుసలో ఉంటుంది. మిగతా జోడేడ్ల బండ్లు దీనిని అనుసరిస్తాయి.

## నర్సాపూర్ లో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు



**టీచర్ ఎమ్మెల్సీ 97.93 శాతం టీచర్ ఎమ్మెల్సీ 70.75శాతం నామోదు**

**నర్సాపూర్ ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లో గురువారం ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి ఈ ఎన్నికల్లో పట్ట భద్రుల ఎమ్మెల్సీకి 9 23 ఓట్లు ఉండగా అందులో 653 మంది పట్ట భద్రులు హాజరై ఓటు హక్కు ను వినియోగించుకున్నారు దీంతో 70, 75% ఓటు నమోదు అయింది అదేవిధంగా టీచర్ ఎమ్మెల్సీకి జరిగిన ఓటింగ్ లో మొత్తం 145 ఓట్లు ఉండగా 142 మంది టీచర్లు హాజరై ఓటు హక్కు వినియోగించుకున్నారు దీంతో టీచర్ ఎమ్మెల్సీకి 97, 93% నమోదయింది ఈ ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు  చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు

## పేద ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసినటువంటి భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీలో చేరిక

**ఏంబాలనరసింహ, రాష్ట్రకార్యదర్శి వర్గసభ్యులు, సిపిఐకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు**

**నాగర్ కర్నూల్, ఆర్సీ, ఫిబ్రవరి 27(జనంసాక్షి):** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మణాచార్య భవన్ లో కల్వకుర్తి పట్టణానికి చెందిన బిసం మైబు తప్పేట రామస్వామి, లకు ఏం బాల నరసింహ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిపిఐ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన బీసం మైబు, రామస్వామి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ లో చేరడం, చాలా సంతోషంగా ఉందని అన్నారు. సిపిఐ పార్టీ పుట్టి అప్పటి నుంచి ఇప్పటివరకు బడుగు బలహీన వర్గాల కోసం నిత్యం పోరాటవాలు త్యాగాలు, ఆత్మ బలిదానాలు చేసి ఇప్పటివరకు సిపిఐ పార్టీ చెక్కుచెదరకుండా 100 సంవత్సరాల లోకి అడిగి పెట్టింది అంటే ఏ రాజకీయ పార్టీ కూడా 100 సంవత్సరాల వరకు చెక్కుచెదరకుండా ఉందా అని, అధికారం ఉన్నా లేకున్నా నిరంతరం పేదల పక్షాన ఉంటూ ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయంగా పనిచేస్తూ ముందుకెళుతున్నది ఏకైక పార్టీ సిపిఐ, సిపిఐ పార్టీ అనేది సముద్రం లాంటిది, బుజువ పార్టీలు అధికారం ఉన్నన్ని రోజులు అందులో ఉంటారు. అధికారం పోయిన మలమర్తనాడు, కొత్త ప్రభుత్వంలోకి జాయిన్ అవుతారు, అందుకని ఫస్ట్ పుట్టింది ఏ పార్టీ వాళ్ళకే తెలవదు అందుకనే సిపిఐ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు చేసిన సందర్భంగా సిపిఐ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, కే కేశవులు గౌడ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, వంగూరు మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశముల శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# నిష్పాక్షికంగా ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలు

- ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల అక్రమాలకు ప్రభుత్వం చెక్
- ఎన్నికల నిర్వహణకు ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు
- నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ

**కల్వకుర్తి ఫిబ్రవరి 27(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రిజిస్ట్రేషన్ నెం.363/2015 ఎన్నికల నిర్వహణలో అక్రమాలు జరుగుతున్నాయని వచ్చిన ఫిర్యాదులపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించింది. ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడానికి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ నుంచి ముగ్గురు ఉన్నతాధికారులతో ఎన్నికల కమిటీని నియమించింది. ఎన్నికల అధికారిగా డిఐజి ఎన్. సైదిరెడ్డి, సహాయకులుగా ఖమ్మం జిల్లా రిజిస్ట్రార్ ఎం. రవీందర్ రావు, రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ ఎం. సంతోష్‌లను నియమించింది. ఇందుకు సంబంధించి మెమో నెం. 6395/ ఆర్ ఇ జి ఎన్ 2/ 2025 -2 ఉత్తర్వులను జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వులపై ఆర్యవైశ్యులు సంతోషం వ్యక్తం చేశారు.ప్రస్తుత అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఏకపక్షంగా ప్రజాస్వామ్యానికి భిన్నంగా ఎన్నికలు నిర్వహించడానికి ప్రయత్నిస్తున్న నేపధ్యంలో నాగర్ కర్నూలుకు చెందిన ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణతో



పాటు మరికొంతమంది వైశ్య నాయకులు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు.కోర్టు ఉత్తర్వులను సైతం లెక్కచేయకుండా లక్ష్మీనారాయణ మళ్లీ అప్రజాస్వామికంగా రాష్ట్ర ఎన్నికలు నిర్వహించి తిరిగి రాష్ట్ర అధ్యక్ష పీఠాన్ని కైవసం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారంటూ పలు వివరాలు ఆధారాలతో రామకృష్ణ ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల నేపధ్యంలో ప్రభుత్వం స్పందించి ఉత్వర్వులు జారీ చేసింది

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



**రాయికోడ్, ఫిబ్రవరి 27,(జనంసాక్షి):** మండల కేంద్రమైన రాయికోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసాయని ఎన్నికల అధికారి తెలిపారు. మండలంలో ఉపాధ్యాయుల ఓట్లు మొత్తం 30 కి గాను 29 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రులు 668 కు గాను 465 మంది వినియోగించుకున్నారు. 70 శాతం ఓట్లు పోలయ్యాయి మండలంలోని పలువురు ప్రముఖులు, పట్టభద్రులు, నూతన ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఎన్నికలు

**మొగుడంపల్లి,ఫిబ్రవరి 27(జనంసాక్షి):** మండల కేంద్రంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. చిరాగ్‌పల్లి ఎస్సై రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం వల్ల ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదు. పట్టభద్రుల విభాగంలో పిఎస్ నెంబర్ 404లో మొత్తం 280 మంది అభ్యర్థులు ఉండగా, 170 మంది పురుషులు, 50 మంది మహిళలు పాల్గొన్నారు. మొత్తం 220 మంది ఓటు హక్కును వినియోగించుకోగా, ఓటింగ్ శాతం 79%గా నమోదైంది. ఉపాధ్యాయుల విభాగంలో పిఎస్ నెంబర్ 207లో మొత్తం 23 మంది అభ్యర్థులు ఉండగా, 15 మంది పురుషులు, 7 మంది మహిళలు ఉన్నారు. ఈ విభాగంలో 22 మంది ఓటు హక్కును వినియోగించుకుని 95% ఓటింగ్ నమోదైంది. ఎన్నికల నిర్వహణలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది.



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

- **జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య**

**రాయికోడ్, ఫిబ్రవరి 27,(జనంసాక్షి):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు, పట్టభద్రులు కాంగ్రెస్ వైపు మొగ్గుచూపారని, కాంగ్రెస్ బలపరిచిన ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ లు భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రముఖ న్యాయవాది జి అంజయ్య ధీమా వ్యక్తం చేశారు. గురువారం డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింహులు మాజీ అధ్యక్షులు బసవరాజ్ పటేల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విదర్శన్ రెడ్డి మాజీ అధ్యక్షులు ప్రభాకర్,



పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి రాయికోడులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ సంవత్సరం కాలంలో కాంగ్రెస్ ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషితో నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు.10 సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్థి కూడా లేదు అంటే అందరూ కాంగ్రెస్ వైపే మోగ్గు చూపుతున్నార న్నారు, రాయికోడ్ మండలంలో పోలింగ్ శాతాన్ని పరిశీలిస్తే 70 శాతం కాంగ్రెస్ పార్టీ 30 శాతం బిజెపి వైపు ప్రజలు మోగ్గు చూపుతున్నట్లు కనిపిస్తున్నారన్నారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దన్న పాటిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. కార్యక్రమంలో వీరభద్రేశ్వర  స్వామి టెంపుల్ చైర్మన్ సతీష్ కులకర్ణి, నల్లంపల్లి పీ.ఏ.సీ.ఎస్ చైర్మన్ నగిశెట్టి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసప్ప, మాజీ సర్పంచ్ సతీష్ కుమార్, నాయకులు బాసిత్ పటేల్, మాజీ ఎంపీటీసీలు నల్లోల ఆగమయ్య, ఉప్పరి పండరి, జీ విట్టల్, బాబు కుమార్, నర్సింగ్ రావు పాటిల్,నాయకులు శాంత కుమార్, డాక్టర్ వెంకటేశం, బసంతి, కాశీనాథ్ రావు, బాలయ్య, వీరేశం, స్వామిదాస్, నవీన్,మైనారిటీ నాయకులు రఫిక్ మియా, నాయకులు శివకుమార్, సంగమేశ్వర్ పాటిల్, చరణ్, స్వామిదాస్, పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామి కల్యాన మహొత్సవం

**నార్సింగి 27 ఫిబ్రవరి (జనంసాక్షి):** శ్రీ మల్లికార్జున స్వామి కల్యాన మహొత్సవ కార్యక్రమం నార్సింగి మండల పరిధిలోని మల్లన్న గుట్టలో యాదవ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం శివారులోని మల్లన్న గుట్టలో వెలిసిన శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవాలు ప్రతి ఏటా మహాశివరాత్రి మరుసటి రోజు ఘనంగా నిర్వహించడం ఇక్కడి ఆనవాయితీ. ఈ సంవత్సరం కూడా కళ్యాణోత్సవాలు యాదవ సంఘం ఆధ్వర్యంలో భక్తుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా మల్లికార్జున స్వామి గొల్ల కేతమ్మ మేడాలమ్మలతో కళ్యాణ మహొత్సవం ఒగ్గు కళాకారుల చేత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిపోయే భక్తులకు ఇబ్బందిగా మారిన ఆలయ రోడ్డును 25 లక్షల వ్యయం తో నిర్మించి నందుకు చెరుకు శ్రీనివాస్ రెడ్డి, సహకరించిన యెన్నం రాజేందర్ రెడ్డి, సంపత్‌రెడ్డిలకు కృతజ్ఞతగా యాదవ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. యాదవ సంఘం సభ్యులు తమ కుల దైవమైన మల్లన్న స్వామి గొల్ల కేతమ్మ మేడాలమ్మ కళ్యాణోత్సవం జరపడం తమకు సంతోషదాయక మని అన్నారు. కళ్యాణ మహొత్సవంలో జరిపే కార్యక్రమాల వివరాలను తెలుపుతూ మహాశివరాత్రి రోజు రాత్రి గంపలు తీయడం, మరుసటి రోజు కళ్యాణ మహొత్సవం నిర్వహించడం, పటాలు తొక్కడం బండ్లు తిప్పడం లాంటి కార్యక్రమాలు ప్రతి



సంవత్సరం జరుగుతాయని అన్నారు. ఈ ఏడు కూడా మల్లన్న జాతర ఘనంగా నిర్వహించామని యాదవ సంఘం సభ్యులు తెలిపారు. అనంతరం చెరుకు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీస్సులతో వర్షాలు బాగా పడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంగల్ రావు , టిపిసిసి సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, మెదక్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు గోవర్ధన్, మండల యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, మండల నాయకులు రాజేష్, పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మండల ఫిషర్మెన్ అధ్యక్షుడు సుధాకర్, ఎంఎస్ఎస్ఓ నాయకుడు చందూ యాదవ్, మోతీ లాల్, ఓం ప్రకాష్ యాదవ్, యాదవ సంఘం అద్యక్షుడు బుచ్చయ్య యాదవ్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళి బిజెపి వైపే



**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):**కొల్చారం మండలంలో గురువారం జరిగిన టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ సరళి చూస్తే బిజెపి వైపు మొగ్గు చూపారని కొల్చారం మండల బిజెపి అధ్యక్షుడు పంతులు హరీష్ అన్నారు. కొల్చారంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ముగిశాక ఎన్నికలకు సంబంధించి మండల పార్టీ అధ్యక్షుడు పంతులు హరీష్ మాట్లాడుతూ పోలింగ్ ప్రశాంతంగా జరిగిందన్నారు. ఈ పోలింగ్ భారీ ఎత్తున భారతీయ జనతా పార్టీకి అభ్యర్థికి ఓట్లు పడ్డాయని, అలాగే రాబోయే స్థానిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఎంపీటీసీలు, సర్పంచులు, జెడ్పిటిసి గెలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు దయాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు రాజేందర్ గౌడ్, నాని, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పల్లె రవికాంత్, గిరిజన మోర్చా అధ్యక్షుడు పూల్ సింగ్, మండల ఉపాధ్యక్షుడు పొట్టి ప్రకాష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ శేఖర్ యాదవ్, కిసాన్ మోర్చాజిల్లా ఉపాధ్యక్షులు బిజెపి దుర్గాయ్య, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**నార్సింగి27 ఫిబ్రవరి (జనంసాక్షి):**ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలు గురువారం నర్సింగి మండలంలో ప్రశాంత వాతావరణంలో జరిగాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల సంఖ్య 17 ఉండగా వంద శాతం పోలింగ్ జరిగింది. గ్రాడ్యుయేట్ ఓటర్లు మొత్తం మీద 396 ఉండగా అందుకు గాను 319 (80.55) శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించిన రాజకీయ పార్టీల నాయకులకు, మండల ప్రజలకు, ఓటింగులో పాల్గొన్నందుకు ఓటర్లకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.





# ఓటు హక్కు వినియోగించుకున్న మాలమహానాడు నాయకులు

**కోహేడ, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కును జాతీయ మాల మహానాడు నియోజకవర్గ కన్వీనర్ ఆరే కిశోర్ తమ సంఘం నాయకులైన పట్ట భద్రులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి చేరుకుని వారి ఓటు హక్కును వినియోగించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సారి పట్ట భద్రులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆయన అన్నారు. ఆయన తో ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో జాతీయ మాల మహానాడు నాయకులు ఆరే శ్రావణ్,రజిత,శరత్ తదితరులు ఉన్నారు.

# అఖండ హరినామ సప్తహా ముగింపులో ఎమ్మెల్యే

**నారాయణఖేడ్: ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** నాగల్ గిద్ద మండల కేంద్రంలోని శివాలయం ప్రాంగణంలో అఖండ హరినామ సప్తహా పండరీపూర్ అంబదాస్ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. హరి నామ సప్తహా 20 వ తేదీన రోజు ప్రారంభమై 27 గురువారం చివరి రోజు కావున ఆలయం ప్రాంగణం భజన పండరిపూర్



వారకారి భజన కార్యక్రమం నిర్వహించారు. శివనామస్మరణంతో ఆలయ ప్రాణంగం మ్రోగింది. శివరాత్రి పర్వదినం సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే శివుని దర్శనం తీసుకొని మహా ప్రసాదాన్ని స్వీకరించారు. స్థానిక ఎమ్మెల్యే పట్ల డాక్టర్ సంజీవరెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంబదాస్ మహారాజ్ నిర్వహించిన భజన కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయానికి విచ్చేసిన భక్తుల కోసం అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఎంపీ ఎమ్మెల్యే ఇద్దరం కలిసి అభివృద్ధికి తోడ్పడుతామన్నారు. అంబదాస్ మహారాజు చెప్పిన మార్గంలో నడవాలని నారాయణఖేడ్ చేసుకున్న ప్రజల భగవంతుని ఆశీస్సులు తీసుకొని సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం అంబదాస్ మహారాజ్ ఎమ్మెల్యే కు శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సచిన్ పటేల్, తాజా మాజీ సర్పంచులు గుండె రావు, అనిల్ పటేల్, పిఏసిఎస్ చైర్మన్ శ్రీకాంత్, మాజీ ఎంపిటిసి పండరీనాథ్, సంజీవరావు పటేల్, మనోహర్ రావు పటేల్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఖిల్లాలో ఘనంగా ఉచిత కంటి వైద్య శిబిరం

**ఖిల్లా ఘనపురం 27,ఫిబ్రవరి,(జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక పద్మశాలి కల్యాణ మండపంలో గురువారం హార్టుపుల్నెస్ సభ్యులు దీర్ఘయువు ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. కంటి సమస్యలతో బాధపడుతున్న వివిధ గ్రామాల నుండి దాదాపు 80 మంది వరకు కంటి వైద్య పరీక్షలు చేసుకున్నారు కంటి చూపుతో బాధపడుతున్న పేద ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు శంకర కంటి ఆసుపత్రి వాళ్ళు నిర్వహించడం ఎంతో గర్వ కారణమని దీర్ఘయువు పేర్కొన్నారు. అనంతరం దీర్ఘయువు మాట్లాడుతూ కంటి పరీక్షలు చేసుకున్న వారిలో దాదాపు 28 మందికి కంటి సమస్యతో బాధపడుతున్న వారిని హైదరాబాద్ శంకర ఆసుపత్రి కి పంపడం జరిగింది అని వెళ్లిన పేషంట్స్ కు ఉచిత ట్రాన్సపోర్ట్ భోజనం సోకర్యం ఆసుపత్రి వారే భరించనున్నారు అని అన్నారు, గతం లో కూడా స్థానికంగా ఈ హాలులోనే నాలుగు క్యాంపులు ఉచిత కంటి శిబిరాలు నిర్వహించమని ఇప్పటికే ముప్పై మందికి కంటి ఆపరేషన్స్ చేయించమని అని అన్నారు .ఈ కార్యక్రమం లో డాక్టర్ శంకర్,సాయిశ్రీలు, క్యామవెంకటయ్య ,హార్ట్ పుల్నెస్ సభ్యులు దీర్ఘయువు, తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శివపార్వతుల కళ్యాణం

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఇప్పపల్లి నర్సింలు



**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంగారెడ్డి మండలంలోని మక్త అల్లూరు, జోగిపేట్ లోని శివ పార్వతమ్మ దేవాలయం, పటాన్ చెరువులోని ఉమామహేశ్వర దేవాలయాలలో కళ్యాణ మహొత్సవం ఘనంగా నిర్వహించారు.పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం మహొత్సవంలో



సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు పాల్గొని ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇప్పపల్లి నరసింహులు తోపాటు ప్రధాన కార్యదర్శి కొంకరాజేశ్వర్, కోశాధికారి పోలీస్ సంతోష్ పాటిల్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంధిగా రాజు, గౌరవ సలహాదారులు అనిశెట్టి జయప్రకాష్, యావాపురం శివప్రసాద్, జిల్లా యువజన అధ్యక్షుడు బుగ్గన్నగారి మల్లికార్జున్, అరవింద్ కుమార్ పాల్గొన్నారు

# ఉల్లాసంగా రెట్టపట్ల పోటీలు

## విజేతలకు 5 తోలాల వెండి కడియం బహూకరించిన మాజీ కౌన్సిలర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** నారాయణ పేట పట్టణంలో మహా శివరాత్రి సందర్భంగా బారంభవి శివాలయంలో రేట పట్ల పోటీలు ఉల్లాసంగా జరిగాయి.జాగరణ రోజు రాత్రంతా వివిధ గ్రామాల నుంచి వచ్చిన రెట్ట పట్ల క్రీడాకారులు పోటా పోటీగా పోటీల్లో పాల్గొన్నారు.వీక్షకులకి కనువిందు చేశారు.అయితే ఈ పోటీల్లో ముగ్గురిని ఓడించిన విజేతకు టెంకాయ వెండి ఉంగరం బహూకరించారు.అలాగే 5మందిని ఓడించిన విజేతకు 5 తౌలాల వెండికడియం బహూకరించారు. 5 తౌలం వెండి కడియంను మున్సిపాలిటీ 14 వార్డు మాజీ కౌన్సిలర్ సిద్ది విశాలాక్షి వెంకట్ రాములు అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్లను వైస్ చైర్మన్ కొనంగేరీ హన్మంతు,లక్ష్మీకాంత్, నూకల్ శ్రీనివాస్ రెడ్డి, కోణంగేరీ రాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజం లో మార్పు సాధ్యం




## మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ హరినారాయన భట్టాడ్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనంసాక్షి):** విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమని నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ హరినారయన భట్టాద్ అన్నారు.నారాయణ పేట జిల్లా కేంద్రం లోని శ్రీ సాయి జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థుల కు యూత్ ఫెస్ట్ పేరిట వీడ్కోలు సమావేశం గురువారం అంజనా గార్డెన్ లో ఏర్పాటు చేషారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ హరి నారాయణ బట్టడ్ గార్లు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తే జీవితం లో ఉన్నత స్థాయిలో నిలబడాలని సూచనలు చేశారు.కేవలం విద్యా ద్వా రానే మన జీవితం లో మార్పు వస్తుంది అని అన్నారు.అదేవిధంగా 27 సంవత్సరాలనుండి నారా యణ పేట లో నాణ్యమైన ఇంటర్ విద్యాను అందిస్తూ ఎందరో విద్యార్థుల ను కళాశాల తీర్చిద్దిన కళాశాల ను అభినందనలు తెలిపారు.ఈ సందర్బంగా విద్యార్థులు నిర్వహించి న సంస్కృతి క కార్యక్రమం లు ఆకట్టుకు న్నాయి.ఈ కార్యక్రమం లో కళాశాల యాజమాన్యం జనార్ధన్ రెడ్డి, శంకర్, శశికుమార్, రఘుపతి, కళాశాల అధ్యాపక బృందం రవిబాబు, రాజు, రాజశేఖర్, కొండయ్య, కృష్ణయ్య, మునజిర్, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి



**బిజినేపల్లి ఫిబ్రవరి 27(జనంసాక్షి):** మండలంలోని ఖానాపూర్ గ్రామానికి 24 సంవత్సరాల పాటు సర్పంచిగా సేవలందించిన కుప్పిరెడ్డి రాఘవరెడ్డి (86) తీవ్ర అనారోగ్యంతో గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు సింహా రెడ్డి, భరత్ రెడ్డిలు తెలిపారు. గ్రామ సర్పంచిగా గ్రామాభివృద్ధికి ఏనలేని కృషిచేసిన రాఘవరెడ్డి అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందడం గ్రామానికి తీరని లోటని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన లేని లోటుని ఎవరు పూడ్చలేరని, రాబోయే గ్రామ ప్రజాప్రతినిధులు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో గ్రామ మాజీ సర్పంచులు రుక్మారెడ్డి, వెంకట్ రెడ్డి, తిరుపతయ్య, వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు రఘుమారెడ్డి, సురేందర్ బాబు, మాజీ ఉపసర్పంచ్ వెంకట రాములు, గ్రామస్తులు హనుమంత్ రెడ్డి, మిద్దె యాదయ్య, బాలస్వామి, వెంకట్ రెడ్డి, మస్కూరి బంగారయ్య, బాలస్వామి గౌడ్, సలాం, రవి గౌడ్ తదితరులు ఉన్నారు.



**హుస్నాబాద్ లో ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి**

హుస్నాబాద్, ఫిబ్రవరి 27(జనంసాక్షి)

# ముగ్గురు బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు ఖాయం

**బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనంసాక్షి)** :రాష్ట్రంలోని మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముగ్గరి బిజెపి అభ్యర్థుల గెలుపు ఖాయం అని నారాయణపేట జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామా జీ ఒక ప్రకటనలో ధీమా వ్యక్తంచేశారు.నేడు కరీంనగర్ అదిలాబాద్ మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ,కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ,వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాద్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన పోలింగ్ బిజెపి అభ్యర్థులకు అనుకూలంగా జరిగిందనీ ఎమ్మెల్సీలుగా మల్క కొమురయ్య, అంజిరెడ్డి, పుల సరోత్తం గెలుపు ఖాయం అన్నారు.ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎప్పుడో కాడి వదిలేసింది అన్నారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ హామీల అమలులో పూర్తిగా విఫలం అయిందని అన్నారు.సాక్షాత్తు సిఎం రేవంత్‌రెడ్డి ప్రచారం చేయడంతో ఆపార్టీ సగం ఓడిపోగా ప్రచారంలో సిఎం ఎమ్మెల్సీ ఓడినంత మాత్రాన తన ప్రభుత్వానికి వచ్చిన ముప్పు ఏమి లేదని నిర్విరింగా మాట్లాడడంతో ఓటమిని ఒప్పుకున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న బిజెపిని పట్టభద్రులు,మేదావులు ఆదరించారనిఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు ఖాయం అని విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని అన్నారు.

# జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు పరశురామ్ ఎంపిక



**కృష్ణ, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు కృష్ణ మండలం ముడుమాల్ గ్రామానికి చెందిన పరశురామ్ఎంపికయ్యాడు.తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత జనవరి 7న హైదరాబాద్ దోమలగూడ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ ఎంపికలో మారెమ్మ చిన్న హన్మంతు కుమారుడు పరుశరాములు పాల్గొని ,క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ద్వారా సమాచారం అందినట్లు పరశురాములు తెలిపారు. జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన పరిశరాములు ప్రస్తుతము మక్తల్ అయ్యప్ప డిగ్రీ కళాశాలలో చదువు చున్నాడు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన పరశురాములు ఈ నెల 28 నుండి మార్చి 3 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగు జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొంటారని, తన తండ్రి చిన్న హనుమంతు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ తెలిపారు.అలాగే ఈ నెల 9న మక్తల్లో జరిగిన 10 కి.మీ మట్టి రోడ్డులో జరిగిన మౌంటెన్ సైకిలింగ్ పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పరశురాములు తెలిపారు. మార్చి 7 నుండి 9 వరకు హైదరాబాదులో జరు గు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పరుశరాములు పాల్గొంటారు. అలాగే ముడుమాల్ఉన్నత పాఠశాల విద్యార్థులు త్రివేణి, అంబిక రాష్ట్రస్థాయి మౌంటెన్ సైకిల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల జిహెచ్ఎం నిజాముద్దీన్ ,,పిఈటి మీనా కుమారి తెలిపారు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన పరుశరాములును, రాష్ట్రస్థాయి సైక్లింగ్ క్రీడలకు ఎంపికైన త్రివేణి ,అంబికలను ఈ నెల 27న జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, జిల్లా షూటింగ్ బాల్ అధ్యక్ష కార్యదర్శులు సత్య ఆంజనేయులు, రమేష్ కుమార్, పి ఈ టి మీనా కుమారి శాలువాతో, ట్రోఫీ ని అందజేసి ఘనంగా సన్మానించి, క్రీడలలో రాణించాలని అభినందించారు.

# మాజీ సర్పంచ్ కాంతారెడ్డి కూతురి రిసెప్షన్ వివాహ వేడుక కు హాజరైన ప్రజా ప్రతినిధులు



**మానవపాడు, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం.. మానవపాడు మండల పరిధిలోని, అమరవాయి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కాంతా రెడ్డి కుమార్తె శ్రీరామ చైతన్య వెడ్స్ బురుజుల లావణ్య ల వివాహ వేడుకకు జిల్లాలోని వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు గురువారం అధిక సంఖ్యలో హాజరై నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ మాజీ శాసనసభ్యులు రావుల రవీంద్రనాథ్ రెడ్డి, అమరవాయి మాజీ సర్పంచ్ ప్రకాష్ గౌడ్, మాజీ సర్పంచ్ రోషన్న, ఉండవెల్లి మండలం పిఎసిఎస్ అధ్యక్షులు పుల్లూరు గజేంద్ర రెడ్డి, మానవపాడు నుంచి దామోదర్ రెడ్డి, రఘు రెడ్డి, మాజీ సర్పంచ్ వేల్పుల రవి, అమరవాయి గ్రామ నాయకులు మురళి గౌడ్, యువజన నాయకుడు జగ్గుల నాగరాజు, జగ్గుల మోహన్ బాబు, హరిజన కురుమన్న, జగ్గుల జాను, యువ నాయకులు,జగ్గుల సురేష్, జగ్గుల ప్రకాశం, జగ్గుల పెద్ద రాగన్న,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాహనదారులుఅన్ని పత్రాలు కలిగి ఉండాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనంసాక్షి):** వాహనదారులు తమ వాహనాలకు సంబందించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలనీ ఎస్సై.రేవతి అన్నారు.గురువారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు వాహనదారు లు రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవా లని వాహనాలకు సంబంధించిన తగిన పత్రాలు (డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్) కలిగి ఉండాలని ఎస్ఐ రేవతి తెలిపారు. నారాయణపేట జిల్లా కేంద్రం, అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సై రేవతి ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు విస్తృతంగా వాహ నాల తనిఖీలు నిర్వహించి వాహనాల పత్రాలు లేని వారి కి జరిమానా విధిస్తూ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పిం చారు.ఈ సందర్భంగా ఎస్ఐ రేవతి మాట్లాడుతూ వాహనదారులు ముఖ్యంగా వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు తప్పకుండా కలిగి ఉండాలని తెలిపారు. మరియు మద్యపానం సేవిం చి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల చాలావరకు రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయని మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని హెచ్చ రించారు.అలాగే కార్ అద్ద లకు బ్లాక్ ఫిలిం ఉపయోగిం చరాదని ఎవరైనా కార్ అద్దా లకు బ్లాక్ ఫిలిం ఉపయోగిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కొన్ని సూచన లు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడప రాదు. వాహనాలు నడిపే వారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. వాహ నదారులు ఇతరులకు ఇబ్బం ది కలిగే విధంగా రోడ్డుపై వాహనాలను పార్కు చేయరా దు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు.ఆటో లలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు. మితిమీరిన వేగంతో వాహనాలను నడప రాదని సూచించారు. పరిమి త వేగంలో వాహనాలు నడ పాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని కోరా రు. ప్రజలు అత్యవసర సమ యంలో డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# మార్చి 1న సిర్సనగండ్ల దేవాలయంలో బ్రహ్మోత్సవాలకు వేలంపాట

**ఆలయ చైర్మన్ దేరం రామశర్మ**



**చారకొండ,ఫిబ్రవరి27(జనంసాక్షి):**మండల పరిధిలోని సిర్సనగండ్ల గ్రామపంచాయతీ లోని అయోధ్యనగర్ (గుట్ట)లో ఆపర భద్రా ద్రిగా కొలువు దీరిన సీతారామచంద్రస్వామి దేవస్థానంలో 2025 ఏప్రిల్లో జరిగే శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా కొబ్బరి కాయాలు, కొబ్బరి ముక్కలు, తలనీలాలలు, లడ్డు, పులిహోర ప్రసాదములకు మార్చి 1న స్వామివారి కల్యాణమండపంలో మధ్యాహ్నం 2గంటలకు దేవాదాయ, ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ దేరంరామశర్మ. ఈవో స్వర్గం ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేలం పాటలో పాల్గొనేవారు కొబ్బరికాయాలకు రూ.5 లక్షలు, తల నీలాలకు రూ. లక్ష, కొబ్బరి ముక్కలకు రూ.50వేలు, లడ్డు, పులిహోర ప్రసాదములకు రూ.2 లక్షలు చొప్పున డిపాజిట్ చెల్లించిన తరువాతనే వేలం పాటలో పాల్గొనాలని పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు తమ చిరు నామా, ఆధార్ కార్డు తెచ్చుకోవాలని అన్నారు. వేలం పాట పూర్తి కాగానే 75 శాతం డబ్బులు చెల్లించాలని మిగత డబ్బులు రెండు రోజుల్లో చెల్లించాలని అన్నారు. అసక్తిగల వారు వేలం పాటలో పాల్గొనాలని వారు తెలిపారు.

# ఎంపినీ సన్మానించిన ఎస్సీ మోర్చా నాయకులు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనంసాక్షి):** నారాయణపేటకు వచ్చినపాలమూరు ఎంపి డి కే.అరుణను గురువారం ఎస్సీ మోర్చా నాయకులు బిజెపి రాష్ట్రనాయకులు రతంగ్ పాండురెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఎస్సీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించాలని స్వయం ఉపాధికి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్. విజయ్‌కుమార్,సీనియర్ నాయకుడు టి.ఆశప్ప ,జిల్లాఅధ్యక్షుడు బి.కృష్ణ,పట్టణ అధ్యక్షుడులింగంరాజు,గజేంద్ర,కృష్ణప్ప,భీమ్రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి మేఘన్న అభయహస్తం ద్వారా ఆర్థిక సాయం



**గోపాల్‌పేట్ ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** గోపాల్‌పేట్ మండలంలోని పోలికే పహాడ్ గ్రామానికి చెందిన గుంటి కాశన్న 70స%శీ%.. అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ ఉమ్మడి గోపాల్ పెట్ మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్య శీలారెడ్డి ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి దృష్టికి తీసుకుపోగా, ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం పార్టీ నాయకుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డేమాన్ వెంకటస్వామి, ఉపాధ్యక్షులు రవి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కరుణాకర్, పార్టీ నాయకులు నల్లవోతుల శివ, వడ్డేమాన్ శివ, వడ్డెమన్ స్వామి, సత్యం, మహేష్, బాలస్వామి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్సులు పంపిణీ

**చారకొండ, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** మండలంలోని జూపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలో 6,7వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం వెల్దండ పీఏసీఎస్ చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు, జూపల్లి మాజీ సర్పంచ్ ఎస్ కె. బాల్టెమియా సహకారంతో గాంధీజీ యువజన సంఘం అధ్యక్షుడు పరంజ్యోతి క్రీడాదుస్తులు అందజేశారు. ఈసందర్భంగా మాజీసర్పంచ్ బాల్టెమియా మాట్లాడుతూ త్వరలోనే విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సేవా కార్యక్రమాలు చేసేందుకు గాంధీజీ యువజన సంఘం ముందుంటుందని పరంజ్యోతి తెలిపారు. భాస్కర్ రావు, బాల్టెమియా, పరంజ్యోతిలకు ఎంఈవో ఝాన్సీరాణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**విద్యుత్ శాఖ ఏఈ జానకిరాంనాయక్**



**చారకొండ, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** మండలంలోని జూపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని తిమ్మాయిపల్లి, కమాల్ పూర్, సారంబండతండా జేపల్లి, దొడ్లపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాలకు శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్‌శాఖ ఏఈ జానకిరాంనాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్వకుర్తి 33 కేవీ సబ్ స్టేషన్ లో మరమత్తుల కారణంగా అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

# ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి జల్దిబిందె మహోత్సవం



**మద్దూరు ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** మద్దూరు పట్టణలకేంద్రంలో రావుల్‌పల్లి రోడ్ కావాలి గేరిలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామివారి జల్దిబిందె మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ దివ్య మహోత్సవంలో మద్దూరు గ్రామ భక్తులే కాకుండా వివిధ గ్రామాలకు చెందిన భక్తులు కూడా హాజరై మల్లికార్జున స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. స్వామి వారి జల్దిబిందె మహోత్సవం ఆద్యంతం డప్పు చప్పుళ్ళతో, కురువ డోలు మోతలతో, ఒగ్గు పాటలతో మరియు స్వామివారి నామస్మరణతో కూడిన ఖడ్గాలతో వీనుల విందుగా, కన్నుల పండుగగా కొనసాగింది.జల్దిబిందే మహోత్సవం ముగిసిన తదుపరి మహాశివరాత్రిని పురస్కరించుకొని ఉపవాస దీక్షలో ఉన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**ఉర్కొండ ఎంపీడీవో కృష్ణయ్య**

**ఉర్కొండ ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** గ్రామాలలోని నర్సరీల పట్ల పంచాయితీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు సరైన శ్రద్ధ చూపటం లేదని మండల ఎంపీడీవో కృష్ణయ్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని జకినాలపల్లి, ఇప్పపహాడ్ గ్రామాలను సందర్శించి నర్సరీలను ఎంపీడీవో పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సరీలలో నాటిన విత్తనాలు సరిగ్గా మొలకెత్తక పోవటం లేదని, సిబ్బంది సరిగా శ్రద్ధ చూపటం లేదని, ఇప్పపహాడ్ నర్సరీ పూర్తిగా గడ్డితో నిండిపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసి రేపటి వరకు మొత్తంగడ్డిని తొలగించుటకు పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ లను ఆదేశించడం జరిగింది. అలాగే గ్రామంలో పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు రోడ్లు, డ్రైనేజీలు శుభ్రం చేయించుటకు ఆదేశించనైనది. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్( ఎంపీఓ) నర్సింహా(ఏపీఓ), పద్మ, పంచాయతీ కార్యదర్శి, నర్సిములు, కృష్ణయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# మృతిడి కుటుంబానికి మేఘన్న ఆర్థిక సాయం



**శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 27( జనం సాక్షి):** శ్రీరంగాపూర్ మండలం పరిధిలో తాటిపాముల గ్రామానికి చెందిన ముష్టి గొల్ల నాగరాజు హై బీపీ సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న తాటిపాముల మేఘా రెడ్డి యువసేన సభ్యులు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారి దృష్టికి తీసుకురాగా మేఘారెడ్డి తక్షణమే స్పందించి మేఘ యువ సేన సభ్యులను ఆదేశించగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మృతిడికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పి .రాజా గౌడ్, రఘు, మద్దిలేటి, చంద్రాయుడు, నరేష్, అమీన్, రాములు,సత్యన్న, అంజి, పాల్గొన్నారు

# వెటర్నరీ అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఈఎంఆర్ఐ అధికారి

**మఖ్తల్, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** జీవికే ఈఎంఆర్ఐ మొబైల్ వెటర్నరీ అంబులెన్స్ లను స్టేట్ 1962 ప్రాజెక్టు హెడ్ డాక్టర్ బగిష్ మిశ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్ లోని వివిధ పరికరాలు, వాటి పని తీరు అదే విధంగా మందులు, రికార్డులను, సిబ్బంది పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాల్ వచ్చిన వెంటనే 1962 సిబ్బంది తక్షణమే స్పందించి సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ప్రతి అంబులెన్స్ 10 ట్రిప్పులు అదే విధంగా 20 పైన జంతువులకి వైద్య సేవ చేస్తున్నట్టు తెలిపారు. జిల్లా ప్రజలకు తెలియజేయడమేమనగా మీ పశువులకు వైద్య సహాయం కోసం 1962 సమాచారం అందించినచో మా మొబైల్ వెటర్నరీ అంబులెన్స్ సిబ్బంది మీ దగ్గరికి వచ్చి మీ మీ పశువులకు తగిన మందులు చికిత్సలు చేస్తారని తెలిపారు. ప్రజలు అందరూ కూడా వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ప్రోగ్రామ్ మేనేజర్ రవి, ఎగ్జిక్యూటివ్ రాఘవేందర్, డాక్టర్ వైష్ణవి, మురళీ, పరావేట్ చంద్ర శేఖర్, హెల్పేర్ వెంకట్ నారాయణ, శివ, కెప్టెన్ అశోక్, మహబూబ్ పాల్గొన్నారు.



# వనమంతా జనం



అమ్మకు బోనం సమర్పించడానికి భక్తులు అడుగులు ముందుకు వేశారు. ఏడుపాయలకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. జోడేడ్ల జోరు... బోనాల హెూరుతో వనమంతా జనంతో సందడి నెలకొంది. జోగిని శ్యామల అమ్మవారికి బోనమెత్తింది... చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. మెదక్ జిల్లా ఏడుపాయలలో మూడు రోజులు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు గురువారం బండ్ల ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. ఆలయ సమీపంలోని చెలిమ కుంట వద్ద ఊరేగింపు ప్రారంభమయింది. సంస్థానాధీశుల బండి ప్రథమంగా నడుస్తుండగా వెనుక బండ్లు పాపన్నపేట బండిని అనుకరించాయి. చెలిమ



కుంట నుండి రాజగోపురం వరకు ఈ ప్రక్రియ కొనసాగింది. వనజాతరలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయం ఉట్టి పడింది. జోడేడ్ల బండ్లు, బోనాల హెూరు, శివసత్తుల సీగాలు, నృత్యాలు, పూనకాలు, పోతరాజుల విన్యాసాలు అలరించాయి. రంగురంగుల చీరలతో... మామిడి తోరణాలు, వేప కొమ్మలతో అందంగా అలంకరించిన ఎడ్ల బండ్లు, బంగారం రంగు మెరుపు కాగితాలు, దేవుళ్ళ ఫోటోలతో గుమ్మటాల బండ్ల ఊరేగింపు అట్టహసంగా సాగింది. భారీ సంఖ్యలో వనదుర్గా క్షేత్రానికి భక్తులు తరలి వచ్చి,వనదుర్గమ్మను దర్శించుకున్నారు. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ దగ్గరుండి ఈ బండ్ల ఊరేగింపు చారిత్రక ఘట్టాన్ని పర్యవేక్షించారు. దేవాదాయ శాఖ, ఆలయ ఈవో చంద్రశేఖర్ తగు ఏర్పాట్లు చేశారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ ఆదేశాలతో పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు చేపట్టారు. ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కలే యాదయ్య, అందోల్ మాజీ చంటి ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ వనదుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కళాకారుల ఆట పాట భక్తులను ఆకట్టుకుంది. ఈ పుణ్యక్షేత్రం నిత్యం ధూప దీప నైవేద్యాలతో నిత్య కళ్యాణం, పచ్చ తోరణం అన్నట్లుగా విరాజిల్లుతోంది.



### పౌరాణిక ప్రాశస్తం వన దుర్గ మాత ఆలయం
### ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

తెలంగాణలో పౌరాణిక పాశస్తం కలిగి, ఏడుపాయల్లో వెలిసిన వనదుర్గా మాత ఆలయంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా మహా జాతరలో పాల్గొన్న ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డికి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట చంద్రశేఖర రావు పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం తపించే కెసిఆర్ పేరిట పూజలు నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. కేసీఆర్ ఆయురారోగ్యాలతో తెలంగాణ ప్రజలకు మరింత సేవలు అందించే విధంగా అమ్మవారి దీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. సుభాష్ రెడ్డి తో పాటు ఏడుపాయల దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ బాల గౌడ్, మండల పరిషత్ తాజా మాజీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, పాపన్నపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మండల నాయకులు సాయి రెడ్డి,బాబా రావ్, నాగసానిపల్లి మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, కుర్తివాడ, ఎంకెపల్లి మాజీ సర్పంచ్ లు శ్రీనివాస్, మల్లేశం, మాజీ ఎంపీటీసీ లింగారెడ్డి, మెదక్ మండల నాయకులు గంజి నవీన్, గోపాల్ రావు,మహిపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.



### భక్తుల కొంగుబంగారం వన దుర్గాభవాని
### నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి

భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం... మంజీరా నదమ్మ తల్లి ఏడుపాయలుగా చీలిన చోట స్వయంభుగా వెలసిన వనదుర్గాభవాని మాటను దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోయి, ఆయురారోగ్యాలు, అష్ట అయిశ్వర్యాలతో ఉంటారన్నారు. ప్రతి సంవత్సరం అమ్మవారిని కొలిచే భక్తుల సంఖ్య పెరుగుతుందని, భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఏడుపాయల జాతర రెండవ రోజు అయిన గురువారం ఎమ్మెల్యే వన దుర్గ భవాని మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట కిష్టాపూర్ మాజీ సర్పంచ్ గోదావరి, సి డి సి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, కొల్చారం మండల బి ఆర్ఎస్ యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, కరెంటు రాజా గౌడ్, ముత్యం ప్రవీణ్ కుమార్, సాయిని సిద్దిరాములు, చిట్యాల యాదయ్య, కొమ్ముల యాద గౌడ్, కాశీనాథ్, దొడ్ల ఆంజనేయులు, పశుపతి, ఎండుగుల కృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్

**ఉపాధ్యాయుల ఎమ్మెల్సీకి 95.03 శాతం పోలింగ్**

**పట్టభద్రుల ఎమ్మెల్సీకి 75.26 శాతం పోలింగ్**

**పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 27 (జనం సాక్షి ):** మెదక్ -నిజామాబాద్-కరీంనగర్- ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ 95.03 శాతం జరగగా, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ 75.26 శాతం పోలింగ్ జరిగింది.

మెదక్ ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పోలింగ్ ప్రక్రియ, పోలింగ్ సరళిని భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల మొత్తం 43 పోలింగ్ కేంద్రాలలో జరిగిందని, ప్రజల్లో మంచి స్పందన లభించిందని చెప్పారు. పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన త్రాగునీరు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించాలని ఎటువంటి పొరపాట్లుకుతావు లేకుండా సిబ్బంది జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం నిర్దేశించిన రూట్ మ్యాప్ ద్వారా కరీంనగర్ రిసెప్షన్ సెంటర్ కు బ్యాలెట్ బాక్స్ లను తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తాసిల్దార్ లక్ష్మణ్ బాబు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం :**
**నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి**

ప్రజాస్వామ్యంలో ఓటు అనేది చాలా బాధ్యతాయుతమైనది. నచ్చినవారికి ఓటు వేసి ప్రజా ప్రతినిధులను ఎన్నుకునేందుకు ప్రజలకు వజ్రాయుధం అన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆమె ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు:**

చిన్న శంకరం పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు ఓటు వినియోగించుకున్నారు. హవెలీ గన్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ఓటు హక్కును వినియోగించుకోగా, మెదక్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఆర్డీవో రమాదేవి ఓటు హక్కును వినియోగించుకున్నారు. శివంపేట మండలం గోమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు.









# సెలవు పెట్టకుండా విధులకు గైర్హాజరైన డాక్టర్

**గోపాల్‌పేట పిహెచ్‌సీలో వైద్యాధికారిణి కృష్ణకుమారి తీరే వేరు**

**ఒకరికి బదులు ఇంకొకరు విధులు నిర్వహించుకోవచ్చని డిఎంహెచ్‌ఓ చెప్పాడని సమాధానం**

**సెలవు పెట్టకుండా అలా చేయరాదు : డిఎంహెచ్‌ఓ శ్రీనివాసులు**





**రేవల్లి (గోపాల్‌పేట, జనంసాక్షి) :** గోపాలపేట మండలంలో నిత్యం అనారోగ్యంతో సుదూర గ్రామాల నుండి వైద్యం చేయించుకోవడానికి ప్రజలు మండల కేంద్రంలోని ఆసుపత్రికి వస్తుంటారు. అలాంటి ఆసుపత్రిలో వైద్య బృందం అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి...కానీ గోపాలపేట పీహెచ్‌సీలో సీనే వేరు..వైద్యాధికారిణి కృష్ణకుమారి తీరే వేరు..

గురువారం గోపాలపేట పీహెచ్‌సీ వైద్యాధికారిణి కృష్ణకుమారి సెలవు పెట్టకుండా సహ ఉద్యోగస్తుడు చాంద్ పాషా కు నేను వస్తలేనని చెప్పి విధులకు గైర్హాజరాయ్యింది. డ్యూటీలో ఉన్న మెడికల్ ఆఫీసర్ చాంద్ పాషాను మేడం రాలేదని వివరణ కోరగా డాక్టర్ కృష్ణకుమారి నాకు ఫోన్ లో రాను అని సమాచారం చేసింది, మేము ఇద్దరం మేనేజ్ చేసుకుంటామని వివరణ ఇచ్చారు.... డ్యూటీ కి రానని మీకు సమాచారం ఇవ్వడానికి మీరు పై మా అధికారి కాదు కదా అని సమాధానం ఇచ్చారు. డిఎంహెచ్‌ఓ అనుమతి తీసుకున్నారా అని అడగగా, మరోసారి ఈ విధంగా చేయమని పొంతనలేని సమాధానం ఇచ్చారు. వాస్తవంగా వైద్యాధికారిని కృష్ణకుమారి డ్యూటీకి గురువారం రాకుండా, కనీసం సెలవు పెట్టకుండా, తన పై అధికారికి కూడా విధులకు రావడం లేదని సమాచారం కూడా ఇవ్వలేదు...ఇలాంటి అధికారులు మండల స్థాయిలో పై అధికారులకు తెలియకుండా ఈ విధంగా చేయడం ప్రభుత్వాన్ని ప్రజలను మోసం చేయడమే.. ప్రభుత్వం ఉద్యోగస్తులకు జీతాలు ఇస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్తున్నా.. అధికారులు మాత్రం పెడచెవిన పెడుతున్నారు.. ఉద్యోగస్థులు విధులకు సరైన సమయానికి రారు..ఆపై మొత్తానికే విధులకు రాకుండా సెలవు పెట్టకుండా ఉండడం చాలా పెద్ద తప్పు.

**వైద్యధికారిణి డాక్టర్ కృష్ణ కుమారి మాటల్లో..**

ఆసుపత్రికి విలేకరులు వచ్చిన విషయాన్ని తెలుసుకున్న వైద్యాధికారిణి డాక్టర్ కృష్ణకుమారి మీడియాకు ఫోన్ చేసి మాట్లాడుతూ మీరు ఆసుపత్రికి వచ్చారంట, మేడం రాలేదా అని అడిగారంట..నేను ఈ రోజు హాస్పిటల్ ఆసుపత్రికి రాలేదు. మా మెడికల్ ఆఫీసర్ చాంద్ పాషా డ్యూటీలో ఉన్నారు..మేము ఒకరికి బదులు ఒకరు విధులను నిర్వహించుకుంటాము. ఇలా విధులు చేసుకోవచ్చని డిఎంహెచ్‌ఓ చెప్పారు అని అన్నారు...మీరు సెలవు పెట్టకుండా ఒకరికి బదులు ఇంకొకరు ఎలా విధులు చేస్తారని ఫోన్లో డాక్టర్ కృష్ణకుమార్ ని విలేకరి వివరణ కోరగా నా బదులు మరొకరిని డ్యూటీలో పెట్టానని, అనార్శోగ్య సమస్యలు ఉండటం వలన డ్యూటీ కి వెళ్ళలేదు అని, మీ ఇష్టం వచ్చినట్టు రాసుకోండి అని సమాధానం ఇవ్వడం గమనార్హం. అయినా పై అధికారులకు చెప్పవలసిన అవసరం లేదు. మీరు అలా చేసుకోవచ్చని డిఎంహెచ్‌ఓ చెప్పారన్నారు. మేము డిఎంహెచ్‌ఓ తో మాట్లాడతామని అనగా ఆసుపత్రికి వచ్చి చూడడానికి మీరెవరు, మీకు ఏం హక్కులు ఉన్నాయని ఆసుపత్రికి వచ్చారు. చూడటానికి కలెక్టర్ కు ఒక్కరికే అధికారం ఉందని మీడియాపై ఫోన్లో డాక్టర్ కృష్ణకుమారి కోపమయ్యారు.

**డిఎంహెచ్‌ఓ శ్రీనివాసులును వివరణ కోరగా..**

ఒకరికి బదులు ఒకరు విధులు నిర్వహించాలని ఎప్పుడు కూడా చెప్పము. మండల కేంద్రంలో ఉండే పీహెచ్ సీ లో ఒకరు ఉండి విధులు నిర్వహిస్తే ఇంకో దగ్గర ఉండి చేసుకోవాలని చెబుతాం కానీ,ఉద్యోగానికి రాకుండా, సెలవు పెట్టకుండా ఒకరి బదులు ఒకరు అనేది చట్టరీత్యా నేరం..అది చాలా తప్పు విధులకు రాకుండా ఉంటే పై అధికారికి ఖచ్చితంగా సమాచారం ఇవ్వాలి. అలా మాకు సమాచారం కూడా ఇవ్వలేదు పైగా మీడియా వాళ్ళు ఆసుపత్రికి వెళ్లి అడిగితే తిరిగి మీడియా వాళ్లకి ఫోన్ చేసి మీకు ఎలాంటి హక్కులు ఉన్నాయని అనడం చాలా తప్పు ప్రభుత్వం ఉద్యోగస్తులకు జీతాలు ఇచ్చి ప్రజలకు అందుబాటులో ఉండమని చెప్తుందే కానీ, ఇలా సమాచారం ఇవ్వకుండా విధులకు రాకుండా, సెలవు పత్రం పెట్టకుండా ఉండమని ఎక్కడా కూడా చెప్పదు.. ఏ చట్టంలో లేదు... ఖచ్చితంగా చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ తెలిపారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



**గద్వాల్ రూరల్ ఫిబ్రవరి 27 జనంసాక్షి :** గద్వాల మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో డంపింగ్ యాడ్ షెడ్డులో ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందాడు.అనంతపురం గ్రామంలో జెసిబి డ్రైవర్ గా పనిచేస్తున్న ఎరుకల పరశురాముడు(పవన్)24సం తండ్రి ఎరుకలి పెద్ద ఎల్లప్ప కుటుంబ అవసరాల కొరకు అప్పులు చేసి తీర్చలేక నేడు తెల్లవారుజామున ఐదున్నర గంటల సమయం నందు గ్రామంలోని డంపింగ్ యార్డ్ షెడ్డు కు ఉరి వేసుకొని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపిటిసి

**రేవల్లి (గోపాల్ పేట్, జనంసాక్షి) :** గోపాల్‌పేట మండలంలోని పొల్కెపహాడ్ గ్రామానికి చెందిన గుంటి కాశన్న (70) అనారోగ్యంతో మృతిచెందగా, గురువారం మృతుడి కుటుంబాన్ని మాజీ ఎంపీటీసీ మంద రత్నకుమారి తిరుపతి రెడ్డి పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు 5000 ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు.

## కనకదుర్గ ఆలయంలో కొనసాగుతున్న ఉత్సవాలు

**నేడు వైభవంగా రథోత్సవం : ఆలయ చైర్మన్ పార్థసారథిచారి**

**చారకొండ, ఫిబ్రవరి 27 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం తెల్లవారు జామున రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ నారోజు పార్థసారథిచారి తెలిపారు. గురువారం ఆలయంలో దుర్గమాత అమ్మవారికి కుంకుమార్చనలు, అబిషేకాలు, తీర్థప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వహకులు నారోజు రవిచారి, మట్ట వెంకటయ్యగౌడ్, జెల్ల బాల్ నారి, ఆంజనేయులుగౌడ్, రామస్వామి, యాదయ్యగౌడ్, బాలచ్చి, జనార్ధన్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేతకీలో ఘనంగా లింగోద్భవ పూజలు



**ఝరాసంగం, ఫిబ్రవరి 27 ( జనం సాక్షి )** దక్షిణా కాశీగా పేరుగాంచిన శ్రీ కేతకి సం గమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులు ఉపావాస్యదీక్షలను విరమించుకోని ఆలయ ఆవరణలో జాగరణ చేశారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో స్వామి వారికి మహానాస్య పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం పూజలు చేశారు. గురువారం ఉదయం నిత్య పూజలతో పాటు రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, రుద్ర స్వాహాకార హెూమం, నవగ్రహ శాంతి హెూమం నిర్వహించారు. కర్ణాటక, మహారాష్ట్రలతో పాటు జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరిలి వచ్చారు. అమృత గుండంలో స్నానాలు ఆచరించి స్వామి దర్శనం కోసం క్యూలో బారులు తీరారు. ఆలయ ఆవరణలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, భజన కార్యక్రమాలు ఎంతగానో అందరినీ అకట్టుకున్నాయి. జాతరలోని దుకాణాల సముదాయల వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉంది.



ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ ఆవరణలో అన్నధాన కార్యక్రమాలను చేపట్టారు. భక్తులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా ఆలయ అధికారులు, పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు.

నేడు పార్వతీ పరమేశ్వర్ల కళ్యాణం

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం ఆలయ ఆవరణలో పార్వతీ పరమేశ్వర్ల కళ్యాణోత్సవం, రాత్రి రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారి శివరుద్రప్ప తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేయడం జరుగుతుందన్నారు.